# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 11 (తెలంగాణ పత్రిక)

బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు




అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, శ్యామ్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పేదింటి వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది

గొల్లపల్లి జూన్ 11 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం తరపున మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు గొల్లపల్లి మండలంకు సంబంధించిన 389 మందికి మంజూరు పత్రాల పంపిణీ చేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్, జిల్లా ఆర్డీవో తో కలిసి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం తరపున మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టి దాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఆరువందల స్క్వేర్ ఫీట్స్లో ఇంటి నిర్మాణం చేపట్టాలని దానికి



అనుగుణంగా నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో కొంత మంది లబ్ధిదారులు ఇంటి నిర్మానాణాలు ప్రారంభించడం లేదని, వారు కూడా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ఇల్లు రాని వారు ఉంటే నన్ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్ ,ఎస్సీ కార్పొరేషన్ కిషోర్ , తాసిల్దార్ వరంధన్ , మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, ఎంపీడీవో రామ్ రెడ్డి, సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల దగ్గర జన జాతర

**-పండగల సన్నబియ్యాన్ని తీసుకెళ్తున్న పేదలు...**
**-కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్న గడ్డం శ్రీనివాస్ రెడ్డి..**
**-మూడుసార్లు వేలిముద్రలు.. సర్వర్ బిజీతో రేషన్ డీలర్ల ఇబ్బందులు..**
**-ఓగులాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి..**

చిగురుమామిడి, జూన్11 (తెలంగాణ పత్రిక):

ప్రతి పేద కుటుంబం సంపన్న కుటుంబాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని, రేషన్ తీసుకునే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి కోరారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా రేషన్ షాపుల దగ్గర జన జాతర సాగుతుందని, మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి ఇస్తుండడంతో పేద ప్రజలు ఎంతో సంతోషంతో క్యూ లో ఉండి బియ్యాన్ని తీసుకుంటున్నారని అన్నారు. పేద ప్రజలకు కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక



10సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోని ఓగులాపూర్ డాంబర్ రోడ్డుతో పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో గ్రామంలో అభివృద్ధి ప్రారంభమవుతుందన్నారు. ఓగులాపూర్ గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా తమ సమస్యలను పట్టించుకున్న నాయకుడే లేడని వారు ఆవేదనవ్యక్తం చేశారు. ఓగులాపూర్ గ్రామాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దత్తత తీసుకొని ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు.

# అక్రమ సంబంధమే జీపీ కార్యదర్శి హత్యకు కారణం

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి ,జోన్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వివాహేతర సంబంధమే పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణమని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చిన్నకొడప్?గల్గ్రామానికి చెందిన లింగంపేట మల్కయ్యకు వివాహమైంది. మల్కయ్య బతుకు దెరువు కోసం నాలుగునెలలు హైదరాబాద్?కు వెళ్లి ఇటీవలే తిరిగి వచ్చాడు. అయితే తన భార్యతో పంచాయతీ కార్యదర్శి దారావత్? కృష్ణకు వివాహేతర సంబంధం ఉందనే విషయాన్ని తెలుసుకున్న మల్కయ్య నిత్యం భార్యతో గొడవపడేవాడు. అనంతరం కృష్ణను ఎలాగైనా హత్య చేయాలనే ఉద్దేశంతో తన భార్యతో ఈనెల 5న కృష్ణకు ఫోన్? చేయించి ఇంటికి రప్పించారు. అక్కడ మరో ఇద్దరు ఎర్రన్నోళ్ల బాలరాజు, లింగంపేట మల్యయ్యతో కలిసి కృష్ణను గొడ్డలి, కత్తి, ఇనుపరాడ్డుతో కొట్టి హతమార్చారు. అనంతరం కృష్ణ మృతదేహాన్ని రెడ్డి చెరువులో పడేశారు. ఈ




సందర్భంగా నలుగురిని అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలించామని ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన వస్తువులు, రెండు బైక్?లు, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కేసును త్వరగా ఛేదించిన బాన్సువాడ డీఎస్పీ విఠల్?రెడ్డి, బాన్సువాడ రూరల్? సీఐ రాజేశ్?, ఎస్సై రాజు, సిబ్బంది ఎస్పీ అభినందించారు.

# సీజనల్ ఫీవర్ పై పీ.హెచ్.సి హెల్త్ అసిస్టెంట్స్ ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు

**-జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 11 తెలంగాణ పత్రిక:

వనపర్తి జిల్లా డ్రగ్స్ స్టోర్ కార్యాలయంలో ముందస్తుగా వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే వివిధ వ్యాధుల పట్ల డాక్టర్ సాయినాథ్ రెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారి ఆధ్వర్యంలో పీపీ యూనిట్, గాంధీనగర్, పీర్లగుట్ట, కొత్తకోట, గోపాల్ పేట, పీ.హెచ్.సి ల హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలకు ఫీవర్ సర్వే గురించి ఎఎల్ఒ సర్వే గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దోమల ద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు, మొదలగు అంటు వ్యాధులు రాకుండా మందు జాగ్రత్తగా వాటిపై అవగాహన కలిగించడం జరిగింది. ప్రతి శుక్రవారం ప్రతి మంగళవారం డ్రైడే ను నిర్వహించాలని, ఆశ కార్యకర్తకు కేటాయించిన ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల పూర్తిగా అవగాహన



కల్పించాలని ప్రతి ఆశా దగ్గర ఫీవర్ కేసులను నమోదు చేసుకోవాలని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమారి, డాక్టర్ పరిమళ మేడం జిల్లా డిఐఒ, శ్రీనివాస్ జి జిల్లా ఎఎంఒ, జిల్లా ఆశా కార్యకర్తల నోడల్, అధికారులు, జ్యోతి, యశోద, హెల్త్ అసిస్టెంట్స్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక లో ప్రచురించిన వార్త కథనానికి స్పందన


తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
తెలుగు దినపత్రిక
www.telanganapatrika.in
11 Jun 2025 - Page 14
డ్రైనేజీ నీళ్లతో వరదగా మారిన రోడ్లు







గంగాధర జూన్ 11 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామం నుండి కొండన్న పల్లి వెళ్ళే దారిలో "డ్రైనేజీ నీళ్ల తో వరదగా మారిన రోడ్లు" అనే వార్త మంగళవారం తెలంగాణ పత్రిక లో ప్రచురితం కాగా వెంటనే స్పందించినా గట్టుబుత్కూర్ గ్రామ కార్యదర్శి పవన్ కుమార్ బుధవారం జెసిబి తో డ్రైనేజీ, అందులో ఉన్న చెత్త, ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించి డ్రైనేజీ నీళ్లు రోడ్డు పైకి రాకుండా మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న తెలంగాణ పత్రిక కు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు .

# ముధోల్ నియోజకవర్గానికి మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరు

**- 7.5 కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం**
**- కోలూర్, మహాగాం, పల్సి గ్రామాల్లో సబ్ స్టేషన్ల ఏర్పాటు**
**- చరవాణిలో వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్**





నిర్మల్ జిల్లా ముధోల్ జూన్ 11 (తెలంగాణ పత్రిక):

రైతాంగానికి, ప్రజానీకానికి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండాలన్న ఉదేశ్యంతో ముధోల్ నియోజకవర్గంలోని కోలూర్, మహాగాం, పల్సి గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రభుత్వం 7 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయటం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి ఫోన్లో మాట్లాడుతూ ప్రభుత్వానికి పలుమార్లు సమస్యను విన్నవించడంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. రైతుల ఎన్నో ఏళ్ల సమస్య విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు మూలంగా తొలగిపోతుందన్నారు. కోలూరులో సబ్స్టేషన్ ఏర్పాటుకు 2.4 కోట్లు, మహాగంలో సబ్స్టేషన్ ఏర్పాటుకు 2.4 కోట్లు, పల్సి లో సబ్స్టేషన్ ఏర్పాటుకు 2.38 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# భాజా భజేంద్రులతో షాపూర్ ఏరువాక పౌర్ణమి ఎడ్ల బండ్లు



తెలంగాణ పత్రిక జూన్ 11

రాయికోడ్ మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో లో ఏరువాక పౌర్ణమి సందర్భంగా హనుమాన్ మందిరం ఎన్ని రోజులు చేసింది వరకు ఎడ్ల బండ్లు భాజా భజేంద్రులతో దర్శించుకోవడానికి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం యూత్ ప్రెసిడెంట్ అంజి కురుమ మాజీ సర్పంచ్ మారుతి ఉప సర్పంచ్ నగేష్ గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# కత్తితో సంచరిస్తున్న యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు....

**-చేసేది గంజాయి దందా... అడొస్తే కత్తితో చంపుతా అని బెదిరించడం నైజం**
**-పోలీస్ సిబ్బందిపై దాడికి యత్నం...**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 11 బుధవారం...

నిజామాబాద్ నగరంలో గంజాయి విక్రయాలు చేస్తు, రౌడీ గ్యాంగ్ తో చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతూ, అడ్డు వచ్చిన వారిని కత్తితో సంచరిస్తు చంపుతానని బెదిరిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి తో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... బుధవారం నగరంలో ఫ్రూట్ మార్కెట్ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని స్థానిక ఒకటో టౌన్ పోలీసులకు సమాచారం అందింది. వారు సిసిఎస్, టాస్క్ ఫోర్స్ పోలీసుల సహాయంతో నగరంలోని అసద్ బాబా నగర్ కు చెందిన షేక్ ఇర్ఫాన్ అనే యువకుడిని పట్టుకున్నారు. అతని వద్ద గంజాయితో పాటు కత్తిని స్వాధినం చేసుకున్నారు. ఎవరైనా తన పనికి అడ్డు వస్తే కత్తితో బెదిరించడంతో ఇర్ఫాన్ కు అలవాటు అని తెలిపారు. ఈ నెల 7న రాత్రి సవేరా హెటల్ వద్ద బర్సాత్ అమీర్ అనే రౌడీ షీటర్ తో కలిసి ఇర్ఫాన్, కాలు దాదా, జసీన్, ముదస్సిర్, షెహబాజ్, జునైద్, సర్ఫరాజ్,




లాలా, యాసీన్, సల్మాన్, పర్వాన్, డానిష్ లతో కలిసి ఆటోలో వెళ్తున్న వ్యక్తికి కత్తులు చూపించి, పంచ్ లతో కొట్టి అతని వద్ద రూ. 400 లాక్కున్నారు. పోన్ లాక్కునేందుకు యత్నించగా అతను ఎదురు తిరగడంతో అతనిపై దాడి చేసి గాయపరిచి పరారీ అయ్యారు. అదే రోజు సాయంత్రం 7.30 ప్రాంతంలో అసద్ బాబా నగర్ వద్ద ఆర్వార్ ఆటో నగర్ వైపు బైక్ వెళుతుండగా స్థానిక పోలీసులు అతన్ని ఆపేందుకు యత్నించారు. కత్తితో వారిపై దాడి చేసి పారిపోయిన ఇర్ఫాన్ ను పట్టుకోవడంలో స్థానిక పోలీసులతో పాటు నిజామాబాద్ టాస్క్ పోర్స్ ఎసిపి నాగేంద్ర చారి, వారి సిబ్బంది సహకరించడం పట్ల సిపి సాయి చైతన్య అభినందించినట్లు ఏసీపీ తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో సిసిఎస్ ఎసిపి నాగేంధ్ర చారీ, ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నా వంతు గా కృషి చేస్తాను

**-పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్**

**కామారెడ్డి, జూన్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తిస్తుందని అందులో భాగంగానే నాపై నమ్మకంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి పిసిసి కార్యదర్శిగా నియామకమైన కామారెడ్డికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఇది నాకు పదవి అని కాకుండా పార్టీ నాపై పెట్టిన బాధ్యతగా... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి...నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తాను, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తాను రాహుల్ గాంధీ ఆలోచనతో ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బీసీ కులగణన చేసి తెలంగాణ సర్కార్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను నాపై నమ్మకంతో టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ అధిష్టానంకు ధన్యవాదములు. పార్టీ బలోపేతానికి, తెలంగాణ పీసీసీ, ఎఐసీసి ఇచ్చే కార్యక్రమాలు తుచా తప్పకుండ అమలు చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేస్తాను. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కి,



తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్కి, సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణరావ్ కి, ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ కి, రాష్ట్ర, జిల్లా నాయకత్వంకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు ముఖ్యం గా సర్పంచ్ నుంచి మొదలుకొని ఎంపీటిసి, జడ్పిటిసి, మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తాను. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వం కు రుణ పడి ఉంటాను. కామారెడ్డి ప్రాంతం అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. కామారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి నిధులు తీసుకొచ్చేలా కృషి చేస్తాను అన్నారు

# అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కలెక్టర్

**కామారెడ్డి,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో దోమకొండ ప్రాజెక్ట్ మాచరెడ్డి మండలం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకి ఎగ్ బిర్యానీ వండి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కిచెన్ గార్డెనింగ్ లో భాగంగా బీర సొర కాకర వంటి తీగజాతి మొక్కలను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్లో న్యూట్రి గార్డెన్ మరియు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లల పౌష్టికాహారం ఉద్దేశించి పోషణ అభియాన్ లో సరైన డేటా ఇవ్వాలని బాలింతలు, గర్భవతులు పౌష్టికాహారాన్ని విధిగా స్వీకరించాలని దీనికి తగిన ఏర్పాట్లు అంగన్వాడి అధికారులు టీచర్లు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని




సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ మరియు టాయిలెట్ ఫెసిలిటీ ఉండాలని ఇందుకుగాను సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలు 100% అటెండ్ అయ్యేలాచుడాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలతో ఏబీసీడీ చెప్పించారు. పిల్లలతో సెల్ఫి విత్ అంగన్వాడీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్నా భోజనాన్ని పర్యవేక్షణ చెయ్యాలి

**-విద్యార్థులకు పోషకాహారం అందించాలి..**

**-మండల విద్యాధికారి వి. పావని..**

**చిగురుమామిడి,జూన్11 (తెలంగాణ పత్రిక):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమతులమైన ఆహారాన్ని అందించాలని మండల విద్యాధికారి వి. పావని అన్నారు.బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు,కస్తూరిభా గాంధీ పాఠశాలలో శానిటేషన్ వర్కర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పావని ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ. మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. విద్యార్థులలో 7 శారీరక, మానసిక వికాసానికి సమతుల ఆహారం అత్యవసరమని,దీంతోపాటు విద్యార్థులలో ఏకాగ్రత పెంపొందించడానికి పరిశుభ్రమైన పోషకాహారం



తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే పాఠశాల పరిశుభ్రతలో సానిటేషన్ వర్కర్లు చేయవలసినటువంటి పనులను సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో న్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియా బస్రి,జిల్లా రిసోర్స్ పర్సన్ లక్ష్మణ్ రావు,మండల రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికిభూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

**కామారెడ్డి, జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికిభూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ ఆంటీ నార్కోటిక్ విభాగం ఇంచార్జ్ సోమనాథం కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే ఆల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్




హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో డిపిఆర్ఓ బి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు

**-కాళేశ్వరం కండ్ల ముందు కనిపిస్తున్న కండ్లు లేని కబోదుల్లాగా కాంగ్రెస్ వ్యవహరిస్తుంది**

**-కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ కు కడుపునొప్పి ఎందుకు?**

**-బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపాటు**

**-హైదరాబాద్ బీఆర్కే భవన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాద్ నగర్ బీ ఆర్ఎస్ శ్రేణులు ఆందోళన**

**-అధినేత కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు**

**షాద్ నగర్ /జూన్ 11(తెలంగాణ పత్రిక )**

విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధింపులకు గురిచేసిన, ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజలు ఊరుకోరని, తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్ కు వచ్చిన అధినేత కేసిఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అక్కడే ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పాలన కొనసాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అనవసరంగా వేధింపులకు గురిచేస్తూ మాజీ ప్రజాప్రతినిధులను, అధికారులను తీవ్రంగా బెదిరిస్తుందని వాపోయారు. మన కండ్ల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ప్రాజెక్టు ఫలాలు కనిపిస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కళ్ళు లేని కబోదుల వ్యవహరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్ష కోట్ల స్కామ్ జరిగిందని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్



ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఎన్నడూ లేని విధంగా పంట సాగు జరిగిందని, రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం అంగీకరించిందని చెప్పారు. లక్షల ఎకరాలకు నీళ్ళని అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడానికి మానుకోవాలని సూచించారు. అధినేత కేసిఆర్ కు మద్దతుగా తెలంగాణ ప్రజలందరూ నిలుస్తారని, రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. కేసీఆర్ ను ఉద్దేశ్యపూర్వకంగా వేధిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# మొన్న దుబాయ్ నుంచి వచ్చి..నిన్న ఆత్మహత్య



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 11)**

బోయినిపల్లి తడగొండ గ్రామం లోని కుంటాల హరీష్ అనే వ్యక్తి బయట దేశంలో ఎన్నో ఆశలతో పనిచేసి వచ్చిన వ్యక్తి స్వగ్రామానికి రాగానే విషాదం చోటు చేసుకుంది. బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన కుంటాల హరీష్ (35) కుటుంబ అవసరాల నిమిత్తం దుబాయ్ వలస వెళ్ళి తన కుటుంబం కోసం పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే సోమవారం సాయంత్రం స్వగ్రామానికి తిరిగి వచ్చిన అతడు 24 గంటలు కాకముందే ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.తడగొండ గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో దూకి హరీష్ జీవితాన్ని ముగించుకున్నాడు. ఆత్మహత్యకు గల స్పష్టమైన కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య కావేరి, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఒక్కసారిగా ఇలా జరిగడం తో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో ముంచేసింది.

# ఎమ్మార్వో కు సన్మానించిన నాయకులు

**తెలంగాణ పత్రిక జూన్ 11**

రాయికోడ్ మండలానికి ఇటీవల నూతనంగా వచ్చిన తహసిల్దార్ ఆశాజ్యోతి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు రఫీ, మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్, కుందూల్ కురుమ సంఘం అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.




# అమ్మ మాట -అంగన్వాడి బాట.

**గుండాల, తెలంగాణ పత్రిక:**

మండలం లోని వస్తా కొండూరు గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జ్యోత్స్న మాట్లాడుతూ 32 నిండిన పిల్లలకు తల్లిదండ్రులువెంటనే అంగన్వాడీలో చేర్పించి ప్రాథమిక విద్య గురించి ఆటపాటలు అన్ని రకాల అభివృద్ధి, అంగన్వాడి సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షామింబి, అంగన్వాడి టీచర్ రమ, ఆయా తదితరులు పాల్గొన్నారు.




# ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్ష ఎన్నిక




**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 11)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలముదిరాజ్ ల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండల అధ్యక్షులుగా పండుగ రమేష్. ప్రధాన కార్యదర్శిగా రెడ్డవేణి రాజు. ఉపాధ్యక్షులుగా బరిగే రమేష్, బత్తిని శేఖర్, దండవేని రాజనర్సు, జంగిటి మధు. కార్యదర్శులుగా, తిప్పరవేని కనకరాజు. నెల్లి దేవయ్య, తునికి మల్లేశం. కోశాధికారిగా పిట్టల రమేష్. కార్యవర్గ సభ్యులుగా. జెట్టి ఐలయ్య, బొజ్జ రాజయ్య , దండు చంద్రయ్య , తిప్పరవేణి సంపత్ , దండు రమేష్ , యామ రాములు , బత్తిని రాజు , పిట్టల మల్లేశం , బీమగ్రి మురళీ , రేగుల రమేష్ .లను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో స్టేషన్ రోడ్ లో పౌర్ణమి సందర్భంగా అన్నదానం

**కామారెడ్డి, జూన్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్ లో పౌర్ణమి సందర్భంగా శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవకులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ 14 నెలల నుండి పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కుటుంబ అభివృద్ధికి, ఆరోగ్యం,ఐశ్వర్యం, బాంధవ్యాల ఉన్నతి కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 251 రూపాయలను సంవత్సరం నుండి అందజేస్తున్న దాతల కుటుంబాల అభివృద్ధికి ప్రార్థనలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి నెల 600 నుండి 700 మందికి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే దాతలు 251 రూపాయలను 9849601438 నెంబర్ కి పంపించాలని, మరిన్ని వివరాలకు ఈ కల్కి ఆలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవకులు డాక్టర్ బాలు, దోమకొండ శ్రీనివాస్, మామిడి రాకేష్,పార్శి శ్రీనివాస్, కొండ రుక్మయ్య,గూడెం వెంకటేశం, కంచర్ల శంకర్ లు పాల్గొన్నారు

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి

**-ఆరె కటిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కోయల్ కార్ మస్తాన్.**



వేములవాడ, జూన్,11, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో 21 వార్డు లో ఆరె కటిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం నుండి గెలిచిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో కోరారు.వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన నుండి నియోజకవర్గంలో అభివృద్ధితో పోటీ పడి నిత్యం ప్రజలలో ఉ ఒడుకుంటూ ప్రజలకు ఏమి జరిగినా తక్షణమే స్పందిస్తూ , ప్రజలకు అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస కు మంత్రి కోటాలో ఇంకా మూడు ఇచ్చే మంత్రి పదవిలో తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి వెంట ధర్మరాజు, ఎల్లోజి, శ్రీధర్, మహేష్, శశి, రాజు, అంజయ్య, సురేష్, వినయ్, శంకర్, మల్లేశం, శివాజీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నేటి నుంచే స్కూళ్లు పునఃప్రారంభం

**- కొత్త టైమింగ్స్ ఇవే**



(తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలో స్కూళ్లు నేటి నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 11 వరకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, ప్రభుత్వ అలాగే ఎయిడెడ్ స్కూళ్లు ఈ కొత్త విద్యా సంవత్సరంలో పునః ప్రారంభం కానున్నాయి.విద్యాశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రైమరీ స్కూళ్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నడుస్తాయి.అదే విధంగా,ప్రాథమికోన్నత అలాగే ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కొత్త విద్యా సంవత్సరానికి సన్నద్ధం కావాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.స్కూళ్ల పునఃప్రారంభంతో విద్యా వ్యవస్థ మళ్లీ ఊపందుకోనుంది.

# ఫోక్సో కేసులో నేరస్తునికి శిక్ష

**- కఠిన జైలు శిక్ష, రూ.30 వేల జరిమానా.**

సిద్దిపేట, జూన్ 11(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతమడక గ్రామంలో నమోదైన ఫోక్సో కేసులో నిందితునికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు,రూ.30 వేల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జి వై.జయప్రసాద్ తీర్పు చెప్పారని సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. చింతమడక గ్రామానికి చెందిన రాందేని అరవింద్(23) సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక కిరాణా షాప్ కి వెళుతుండగా ప్రేమిస్తున్నానని వెంబడి పడి వేధించడమే కాక, చేయి పట్టి లాగాడని ఫిర్యాదు చేయడంతో 2009 డిసెంబర్ 15వ తేదీన అప్పటి ఎస్ఐ శంకర్ కేసు నమోదు చేసి పరిశోధన చేశారు. కేసు పరిశోధనలో భాగంగా నిందితుడిని అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించారు తదుపరి కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేశారు.. అప్పటి నుండి సిద్దిపేట ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది. తుది తీర్పు బుధవారం వెలువడింది. ఒకటవ అదనపు జిల్లా జడ్జి వై.జయప్రసాద్ ఇరువురి వాదనలు విన్న తర్వాత నిందితునిపై నేరం రుజువు కావడంతో తుది తీర్పును వెలువరించారు. నిందితుడికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.30 వేల జరిమానా విధించారు. నేరస్థునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు, ఎస్ఐ అపూర్వ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి, లోకేశ్వర్ లోకేష్, భరోసా సెంటర్ సిబ్బంది సౌమ్య, హరిత, కీలక పాత్ర వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పోలీస్ అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

# యూపీఐ వాడే వారికి షాక్... కేంద్రం సంచల నిర్ణయం

**-3 వేలకుపైగా చేసే లావాదేవీలపై ఛార్జీ**

(తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో)

కిరాణా షాపు నుంచి సూపర్ మార్కెట్స్ వరకు ఇప్పుడు అంతా యూపీఐ పేమెంట్స్ హవా నడుస్తోంది.పాలు, పెరుగు,ఛాయ్,కూరగాయలు దగ్గరనుంచి విలువైన బంగారు ఆభరణాలు, వజ్రాలు కొనుగోలు వరకూ అన్నీ ఫోన్ పే, గూగుల్ పే ద్వారానే చెల్లింపులు జరుగుతున్నాయి.ఈ క్రమంలో తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నట్లు సమాచారం.ఫోన్ పే,గూగుల్ పే,ఇతర యూపీఐల ద్వారా రూ.3 వేలకుపైగా చేసే లావాదేవీలపై ఛార్జీలు విధించే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం అందుతోంది.అయితే చిన్న మొత్తాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీల మినహాయింపు కొనసాగే అవకాశం ఉనట్లు తెలుస్తోంది.పెద్ద వ్యాపారులపై 0.3 శాతం ఎండీఆర్ విధించాలని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) కేంద్రానికి ప్రతిపాదనలు చేసింది.ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డులపై ఎండీఆర్ 0.9 శాతం నుంచి 2 శాతం వరకు




ఉంది.ఇక రూపే కార్డులపై ప్రస్తుతానికి ఎండీఆర్ విధించే ఆలోచన లేనట్లు సమాచారం.యూపీఐల ద్వారా రూ.3 వేలకుపైగా చేసే లావాదేవీలపై ఛార్జీలను మరి కొన్ని రోజుల్లోనే విధించనున్నట్లు తెలుస్తోంది.కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న ఈ నిర్ణయంపై దేశవ్యాప్తంగా లక్షలాది మంది డిజిటల్ పేమెంట్స్ యూజర్లపై ప్రభావం పడనుంది.

## సొంతింటి కల నెరవేరబోతున్న తరుణంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పిన లబ్ధిదారులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 11

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడుగు బలహీన వర్గాల నిరుపేదల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్ల ను అందిస్తూ రాష్ట్ర సర్కార్ తీసుకున్న నిర్ణయం అందరికీ తెలిసిందే అయితే ఈరోజు కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది, తమ చిరకాల స్వప్నం నెరవేరుబోతున్న తరుణంలో లబ్ధిదారులు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ , రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోట్ల అంజయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరి ప్రసాద్ తుక్కారామ్ నాయక్, కథలాపూర్ మండల హౌసింగ్ ఏఈ శ్రేయ , కార్యదర్శి రాజేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సయ్య, పడకంటి మహేందర్ ,కారాబార్ గొర్ల రామకృష్ణ ,ఉంబరవేణి మల్లయ్య బిటుగు గంగాధర్, సిరికొండ లచ్చయ్య ,సిరికొండ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు